بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:104)

సంపుటి 1

సంచిక 7

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్ ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

13 రజబ్ 1437 హి.ఖ, 21 షహాదత్ 1395 హి.శ, 21 ఏప్రిల్ 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయం, సహకారాము అందించుగాక!

(ఆమీన్)

దేవుని రూపురేఖలను సందర్శించుటకు ప్రవక్తలు దర్పణం వలే ఉపయోగపడుదురు. ఆ దర్పణం ద్వారానే దేవుని రూపురేఖలు మనకు కనిపించును. ప్రాచీన కాలం నుండి, ప్రపంచపు ఆరంభము నుండి దేవుని గుర్తింపు ప్రవక్తలను గుర్తించడంతోనే అనుసంధానం చేయడమైనది. అందువలనే ప్రవక్తలను అనుసరించకుండ పరిపూర్ణ దైవారాధనను పొందడం అసాధ్యము. దైవారాధనకు మూలం, దైవారాధనను పుట్టించువాడు, దైవారాధనకు సెలయేరు, దైవారాధన సంరక్షుడు, దైవారాధనకు ప్రతీకగా ప్రవక్తనే భావించుకొందురు, వారి ద్వారానే దేవుని రూపం బహిర్గతమవుతుంది, దేవుడు ఉన్నాడనే విశ్వాసం కలుగుతుంది.

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా: దేవుని ఉనికిని గూర్చిన ఆనవాళ్ళు, మరియు అతడు ఒక్కడే, అతనికి సాటి ఎవ్వరు లేరను విషయంను మానవులకు నేర్పువారు కేవలం అవతార పురుషులే, ఒకవేళ ఈ పావనీయులు ఈ ప్రపంచములో అడుగిడనిచో పూర్తి నమ్మకంతో సన్మామును పొందడంలో అవరోధములు ఏర్పడును, అసాధ్యమగును. ఒకవేళ భూమ్యాకాశములను పరిశీలించుచు, వాటి వైశాల్యము, దృఢత్వమును వీక్షించినచో ఉత్తమ స్వభావం, వివేకంగల ప్రతి మానవుడు ఈ వివేకముతో కూడిన పరిశ్రమను ఎవరో ఒకరు ఏర్పాటు చేసినారని తప్పక తెలుసుకొందురు. కాని తప్పకుండ ఒకరు యుండవలెను అనే పదమునకు, వాస్తవానికి ఒకరు ఉన్నారు అనే పదముల మధ్య చాలా వ్యత్యాసం గలదు. వాస్తవానికి దేవుడు ఉన్నాడని పూర్తి విశ్వాసంతో ప్రకటించువారు కేవలం ప్రవక్తలు ఒక్కరే, అంతేగాకా వారు వేల ఆధారాలతో, వేల అద్భుతాలతో కంటికి కనిపించని, మరియు సర్వశక్తులకు మూలాధారమైన దైవం ఉన్నాడని ప్రపంచీకులకు నిరూపించి చూపించును. సత్యమైన విషయం ఏమనగా ఈ సృష్టిని పరిశీలించుచు సృష్టి కర్త ఆవశ్యకతను గుర్తించుటకు కావలసిన వివేకం కూడ ప్రవక్త ృత్వపు కిరణాల నుండియే లభించుతుంది. అందువలనే ఒకవేళ ప్రవక్తుత్వపు పరంపర కొనసాగినచో ఈ వివేకం కూడ ఏ ఒక్కరికి లభించేది కాదు. ఇందుకు తగిన ఉదాహరణ ఈ వాస్తవాన్ని పోలియుండును. అదేమనగా భూగర్భంలో నీరు ఉన్నప్పటికి ఆ నీటి ప్రయోజనం, సామర్థ్యం వర్షపు నీరుపైనే ఆదారపడి యుండును. వర్షము వర్షించని సమయంలో భూగర్భ జలాలు కూడ ఎండిపోవడంను మనము అనేక మార్లు చూస్తూనే ఉంటాము. కాని ఎప్పుడైతే వర్షము వర్షించునో భూగర్భ జలాలు కూడ పొంగి పొర్లడంను మనము చూస్తునే ఉంటాము. ఈ విధముగానే ప్రవక్తల ఆవిర్భావం వలన ప్రజల మేధస్సులో చురుకుదనం పెరుగుతుంది. మరల కొంత కాలం తరువాత ప్రవక్తల పరంపర నిలిచినప్పుడు ప్రజలలో గల వివేకమనే భూగర్భ జలాలు కలుషితమై, అడుగంటిపోవడం ప్రారంభమగును. అప్పుడు ప్రపంచములో విగ్రహారాధన, అన్యారాధనతో పాటు అనేక రకాల చెడులు కూడ జనించి ప్రపంచములో వ్యాపించును. మన కన్నులలో తేజస్సు ఉన్నప్పటికి, ఆ తేజస్సు సూర్యుని కాంతిపై ఆధారపడి మనకు వెలుగును చూపించిన విధముగా కన్నులను పోలిన ఈ ప్రపంచపు వివేకంలు కూడ ఎల్లప్పుడు ప్రవక్త ృత్వపు కాంతిపైనే ఆధారపడి యుండును. ఆ సూర్యుని అస్తమయం తదుపరి తానిచ్చిన వెలుగు మసకబారుచు, చీకట్లు కమ్ముకోవడం మొదలవును. నీవు కేవలం కన్నుల ద్వారానే చూడగలవా? అది అసాధ్యము. అందుకే మీరు ప్రవక్తృత్వపు కాంతిని పొందకుండ ఏమియు చూడలేరు.

ఇందుమూలంగానే ప్రాచీన కాలం, ప్రపంచపు ఆరంభము నుండి దేవుని గుర్తింపు ప్రవక్తలను గుర్తించడంతోనే అనుసంధానం చేయడమైనది. అందువలనే ప్రవక్తలను అనుసరించకుండ పరిపూర్ణ దైవారాధనను పొందడం అసాధ్యము. దేవుని రూపురేఖలను సందర్శించుటకు ప్రవక్తలు దర్పణం వలే ఉపయోగపడుదురు. ఆ దర్పణం ద్వారానే దేవుని రూపురేఖలు మనకు కనిపించును. దేవుడు తానంతట తానుగా ప్రపంచములో గుర్తింపబడదల్చినచో తన శక్తులకు ప్రతీకలైన ప్రవక్తలను ప్రపంచములో అవతరింపజేసి, తన దైవవాణిని వారికి అందించును. ఆపై తన పోషకత్వపు శక్తులను వారి ద్వారా బహిర్గతపర్చును. అప్పుడు ప్రపంచీకులు దేవుడు ఉన్నాడని విశ్వసించుదురు. కావున ప్రాచీనకాలం నుండి క్రమబద్ధంగా కొనసాగుచు వస్తున్న దేవుని ఈ సృష్టి శాసనాల ప్రకారం దేవునిని గుర్తించుటకు ఎవరి అస్థిత్వాలను ఆధారం చేసుకొని దేవునిని గుర్తుంచుచున్నామో వారిపై విశ్వాసం తీసుకరావడం కూడ ఏకేశ్వర ఆరాధనలోని ఒక భాగమే. వారిపై విశ్వాసం తీసుకరాకుండ ఆరాధనలలో పరిపూర్ణులము కాలేము. ఎందుకనగా, ప్రవక్తలు చూపించవలసిన ఆకాశ చిహ్నములు, అద్భుత శక్తులను చూపనిచో సంపూర్ణ విశ్వాస భరితమైన చెలిమ నుండి ప్రవహించు పవిత్రమైన ఏకేశ్వరత్వం, పూర్తి అవగాహన ఏ ఒక్కరికి లభించదు. దైవాంశ సంభోధికుల ఆ ఒక్క సమాజీయుల ద్వారానే అతి సూక్ష్మమైన, అత్యంత గోప్యమైన, గుప్తత స్వభావం గల దైవం బహిర్గతమగును. అంతేగాకుండ ఎల్లప్పుడు గుప్త ఖనిజంగా పేర్కొనబడుచున్న ఆ దైవం ప్రవక్తల ద్వారానే గుర్తించబడడం జరిగినది. లేనిచో దైవం దృష్టిలో ఏకేశ్వరవాదంగా గుర్తించబడిన ఏకేశ్వరత్వంను, మనం ఏర్పర్చుకున్న ఆచరణాత్మక రూపంను ప్రవక్తల పరంపర లేకుండ పొందుట ఏ విధముగా వివేకానికి వ్యతిరేకమో, అదే విధముగా భక్తి పరవశములకు కూడ వ్యతిరేకము.

విముక్తి పొందుటకై ఏకేశ్వరవాదమే చాలును, ప్రవక్తలపై విశ్వాసం తీసుకరావలసిన అవసరం లేదని కొందరు మూర్ఖులలో అలోచన కల్గును. వాస్తవానికి వారి ఆలోచన శరీరం నుండి ఆత్మను వేరుచేయడం వలే యున్నది. ఈ ఆలోచనలు హృదయ లేమితనమును తెలుపుచున్నవి. వాస్తవానికి ఏకేశ్వరవాదం ప్రవక్తల ఉనికి ద్వారనే సాధ్యమవుతుంది. వారు లేనిచో ఏకేశ్వరవాదం అసాధ్యమే గాకుండ నిష్ప్రయోజనమే అని బహిర్గతమైనప్పుడు ప్రవక్తలను విశ్వసించకుండానే విముక్తి ఎలా సాధ్యమవుతుంది. ఒకవేళ ఏకేశ్వవాదానికి మూలమైన ప్రవక్తలనే విశ్వాసం నుండి వేరు చేసినచో ఏకేశ్వరవాదం ఏ విధముగా కొనసాగుతుంది. దైవారాధనకు మూలం, దైవారాధనను పుట్టించువాడు, దైవారాధనకు సెలయేరు, దైవారాధన సంరక్షుడు, దైవారాధనకు ప్రతీకగా ప్రవక్తనే భావించుకొందురు, వారి ద్వారానే దేవుని రూపం బహిర్గతమవుతుంది, దేవుడు ఉన్నాడనే విశ్వాసం కలుగుతుంది. ఒకవైపు దైవము అత్యంత క్షమాగుణముతో, స్వతంత్రముతో ఉన్నాడు. ప్రస్థుతం అతనకి మరెవరి మార్గదర్శనం, భ్రష్టత్వంను గూర్చిన ఎలాంటి ఆంధోళన లేదు. ఇది ఇలా ఉండగా మరోవైపు అతడు స్వయంగా తనను తాను ప్రత్యక్ష్య పర్చుకోదలచెను. అంతేగాకా తన కరుణతో ఎల్లప్పుడు ప్రజలు ప్రయోజనం పొందవలెనని తలచుకొంటు ఉండిరి. కావున దైవం భూమండలంలో గల ప్రజల హృదయాలలో దేవుని ప్రేమ, సామిప్యంను పొందవలెనన్న గట్టి కోరికను తమ స్వభావంలో ప్రతిష్టింపజేసుకొని, ప్రజల పట్ల అత్యంత ఉన్నతమైన ఆదరాభిమానాలను తమ స్వభావంలో కల్గి యున్నచో, అట్టి వ్యక్తి హృదయంలో దేవుడు తన తేజస్సును నింపును, తద్వారా దేవుడు తన శాశ్వితమైన, నిత్యమైన ఉనికి గుణాల వెలుగులను వారిపై బహిర్గతపర్చును. ఈ విధమైన ప్రత్యేకతలు, ఉన్నత స్వభావాలు గల వ్యక్తుల మరో నామమే ప్రవక్తలు, వీరు ఆతనివైపు ఆకర్షితులౌవుతుంటారు, మరల ఆ ప్రవక్తలో మానవ సమాజం పట్ల గల సానుభూతి వారి హృదయంలో పరిపూర్ణ ఉత్తేజంను నింపడం వలన తమ ఆధ్యాత్మిక విశిష్టతలతో, భక్తి శ్రద్దలతో, విధేయతలతో ఏ దైవం తనపై బహిర్గతమైనదో ఆ దైవంను ఇతరులు కూడ గుర్తించాలని, తద్వారా విముక్తి పొందాలని ఆశించుచుంటారు. మరల వారు ఎన్నో మరణాలను స్వీకరించుతు ప్రజలు సజీవులు కావలెననే కోరికతో మనస్ఫూర్తిగా అల్లాహ్ సన్నిధిలో తమ ఉనికిని త్యాగం చేయుదురు. ఎన్నో కష్టాలను వారు ఎదుర్కొందురు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పినట్లు "ల అల్లక బాఖివున్ నఫ్సక అల్లా యకూనూ మోమినీన్" (అనగా అవిశ్వాసులు విశ్వాసం ఎందుకు తీసుకరావడం లేదనే ఆలోచనలతో నిన్ను నీవే హతమార్చుకొందువా?) అప్పుడు అల్లాహ్ తాలా వాస్తవానికి ప్రాణకోటిపట్ల ఏ మాత్రం ఆసక్తి లేకున్నను వారి నిరంతర బాధలను, దుఃఖమును, చింతనను, పరితాపమును, విధేయతను, అత్యంత పావనమైన వారి స్వచ్ఛతను స్వీకరించి ప్రాణకోటిలోని అనేక సహృదయులకు తన నిదర్శనములతో పాటు తాను కూడ బహిర్గతమగును. మరల ఆకాశంపై అప్రమత్తతను సూచించు వారి ఉత్తేజభరితమైన దు:ఆల వలన అల్లాహ్ తాలా నిదర్శనములు నేలపై వర్షంలా కురియును. తద్వారా అతిగొప్ప అద్భుతమును ప్రపంచ ప్రజలకు చూపించడం జరుగును. వాటి ద్వారా ప్రపంచీకులు దేవుడు ఉన్నాడని గుర్తించెదరు. అంతేగాకా వారికి దేవుడు కూడ కనిపించును. కాని ఒకవేళ ఆ పావనీయులైన ప్రవక్తలు ఇంతటి పరితాపముతో, ఆవేదనతో దు:ఆల ద్వారా అల్లాహ్ వైపు మ్రోకరిల్లనిచో, దేవుని రూపపు వెలుగులు ప్రపంచముపై కనువిందు చేయుటకు వారు త్యాగాలకు సిద్ధపడనిచో, ప్రతి అడుగులో వేల మరణాలను ఎదురించనిచో దేవుని రూపం ప్రపంచముపై ఏనాడు బహిర్గతము అయ్యేదికాదు.

*(హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 114-117)*


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

# కర్మల సవరణ గూర్చి హితోపదేశము (౨)

**(16 ఫిబ్రవరి 1919 తేదీన హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు మియాం చరాఫ్‌దీన్ లాహోర్ గారి గృహములో చేసిన ప్రసంగము)**

**అన్యారాధన ధోరణితో దైవ ఏకత్వ పోటీ:**

ఈ ధోరణితో పోటీ పడుటకు, దీని బదులు దైవ ఏకత్వమును వ్యాపింపజేయుటకు ఆ కాలములో నిలబడిన వ్యక్తి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లమే. వాస్తవానికి ఆ కాలములో ఏకైక దేవున్ని వ్యక్తిగతంగా విశ్వసించేవారు కూడ కొందరుండిరి. కాని ప్రజల ముందు ప్రస్తావించుటకు భయపడేవారు. తమ హృదయ ఆవేదనను కవిత్వములో వెల్లడించేవారు. వారి హృదయములో అన్యారాధనకు వ్యతిరేకంగా ఒక ధోరణి యుండెనని దీని ద్వారా తెలియుచున్నది. కాని దాని స్థితి నదికి ఎదురుగా ఒక చెట్టు ఆకుతో సమానం. కనుక అది అన్యారాధన నదిని ఎలా నిరోధించగలదు. అన్యారాధన నదిని నిరోధించే శక్తి వారిలో లేకుండెను. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అల్లాహ్ తఆలా ఎటువంటి ధోరణిని పుట్టించెననగా వారు అన్యారాధనను ఎదురించి, దానిని అంతమొందించిరి. మనము పరిశీలించినచో తమ మతములో అన్యారాధనను ప్రవేశించుచున్న లేద కోరుచున్న, లేదా దీనితో ఖాళీ యుండకూడదను తరుణంలో, 35 కోట్ల విగ్రహాలను నమ్మేవారు కూడ మేము దైవ ఏకత్వమును నమ్ముచున్నామని చెప్పసాగిరి. ఏ జాతిలో మూసా అలైహిస్సలాం అవతరించిరో, దైవ ఏకత్వము కొరకు తమ ప్రాణమును సైతం త్యాగం చేయుటకు వారు సిద్ధమైరి, దైవ ఏకత్వము కొరకు తమ జాతిని ముక్కలు ముక్కలు చేయించుటకు సిద్ధమైరి, కాని మూసా అలైహిస్సలాం తరువాత ఆ జాతిలో కూడ అన్యారాధన ప్రవేశించినట్లు మనము చూడవచ్చును.

**రసూలె కరీం (స.అ.స) దైవ ఏకత్వ ధోరణి ప్రభావము:**

కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా దైవ ఏకత్వము ఏర్పడిన పిదప తమ విగ్రహారాధనపై పట్టుబట్టే ప్రజలు కూడ మా మతములో అన్యారాధన తరువాత ప్రవేశించినదని అంటున్నారు. సరే గతములో అన్యారాధన లేకుండెనని మేము నమ్ముతాము. కాని అన్యారాధనకు విరుద్ధముగా అభిప్రాయము మీలో ఎప్పుడు ఏర్పడినదో చెప్పమని మేము అడుగుతాము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన అనంతరమే ఏర్పడినది. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అన్యారాధనకు విరుద్ధముగా ఏర్పడిన అల ఎంత ప్రభావము చూపెనో ప్రపంచానికి కనిపించదు. కాని చెప్పినప్పుడు ప్రతి వివేకి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత అన్యారాధనకు విరుద్ధముగా వెలువడిన అలయే వ్యాపించుచున్నదని ఒప్పుకొనును. బాహ్యరూపంలో కనిపించని ఇదొక ఉదాహరణ నేనిచ్చినాను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికి తెచ్చిన ఒక ధోరణి ప్రపంచమంతటా వ్యాపించినదని ప్రజలందరు నమ్ముతారు. ఇప్పుడు మా జాతిలో అన్యారాధన లేదని ప్రతి జాతి నమ్ముచున్నది. మసీహ్ దేవుడగుట క్రైస్తవ మత సత్య నిదర్శమని, ఇతర మతములపై దీనికి గల ఆధిక్యత ఇదేనని ఒకప్పుడు నమ్మేవారు. గడిచిన కాలములో క్రైస్తవులు - ముస్లిముల మధ్య జరిగిన చర్చలతో ఇది స్పష్టమగును. కాని నేడు మా మతములోనే దైవ ఏకత్వము యున్నందున ఇదే సత్యధర్మమని క్రైస్తవులందురు. ఒకప్పుడు ఇందులో పచ్చి అన్యారాధన యున్నందున ఇది సత్యమైన ధర్మమని వాదించేవారు నేడు ఇందులో స్వచ్ఛమైన దైవ ఏకత్వము యున్నందున ఇది సత్మమైనదని వాదించుచున్నారు. ఇదెందుకు? ఎందుకనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా అన్యారాధనకు విరుద్ధముగా వెలువడిన అల నేడు అందరిలో ప్రవేశించినది. చాప క్రింద నీరులా అన్యారాధనను విచ్ఛిన్నం చేయుచున్నది. ఈ అల గోప్యముగా యున్నది. ప్రతి ఒక్కరికి కనిపించదు. కాని గమనించు, గ్రహించువారికి ఇది స్పష్టముగా కనిపించును.

**మానవుని హృదయములో కలుగు ఏ ధోరణి వృధా కాదు:**

మానవుని ఏ కదలిక హృధా కాదని దీనితో తెలియును. అటు అన్యారాధన అల ఎంత వేగముగా వ్యాపించుచుండెననగా ప్రతి వ్యక్తి దాని వైపు ఆకర్షితుడగుచుండెను. కాని దానికి విరుద్ధముగా ఆధ్యాత్మిక అల వెలువడినప్పుడు దాని వైపు కూడ ప్రపంచము ఆకర్షితమయ్యెను. ఈ రెండింటిలో గల తేడా ఏమిటి ? అన్యారాధన గురించి వెలువడిన అల ఎక్కడి నుండి పుట్టినదో ఎవరికి తెలియదు. కాని దానికి విరుద్ధముగా ఏర్పడిన అల ఎంత స్పష్టముగా, వివరంగా యున్నదనగా అది రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఏర్పడినదని అందరు తెలుసు.

**ఒకరి హృదయము నుండి వెలువడు ధోరణి మరొకరి హృదయమును ఎలా ప్రభావితము చేయును:**

ఒకరి హృదయము నుండి వెలువడిన అల మరొకరి హృదయమును ఎలా ప్రభావితము చేయునను విషయము ఆధ్యాత్మికత తెలియని వారికి అర్థమగుట కొంత మేరకు కష్టమే. కాని ఇందుకు కొన్ని ఉదాహరణలు గలవు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) ఇట్లనేవారు. ఒక సిక్కు లాహోర్‌లోని ఒక కళాశాలలో చదువుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అతనికి గట్టి అభిమానముండెను. నేను కళాశాలకు వెళ్లి కూర్చొనగానే నా హృదయములో నాస్తిక ఆలోచనలు కలుగుచున్నాయి. వీటి నుండి సురక్షితముగా యుండుటకు ఏదైనా ఉపాయము చెప్పగలరని హజ్రత్ మిర్జా గారికి తెలపాలని అతడు సమాచారము పంపెను. కళాశాలలో కూర్చుంటున్న స్థలమును మార్చి వేయుమని హజ్రత్ గారు సూచనలిచ్చి పంపిరి. అనంతరం అతడు స్థలం మార్చగానే ఇటువంటి ఆలోచనలు పుట్టడం ముగియసాగెను. అసలు విషయమేమనగా అతని చుట్టు నాస్తికమును విశ్వసించే యువకులు కూర్చునేవారు. వారి ఆలోచనల ధోరణి వెలువడి అతని వరకు చేరి అతనిని ప్రభావితము చేయుచుండెను. అతనిలో విజ్ఞానము, కాంతి లేకుండెను. అందుకే అతని హృదయము నాస్తిక ప్రభావముతో లోనగుచుండెను. కాని అతడు స్థలము మార్చుకోగానే సురక్షితమయ్యెను. ఇటులనే చాలా సార్లు అనుభవమైనదేమనగా ఈ విషయము జరగాలని ఒక వ్యక్తి హృదయములో ఆలోచన కలుగును. అతడు ఆ విషయమును వ్యక్తపరచక ముందే మరొక వ్యక్తి ఆ విషయమును వెల్లడించును. ఎందుకనగా ఒకరి ప్రభావము మరొకరిపై పడును. ఒక సారి నేను ఇషా నమాజ్ చదివించుచుంటిని. హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) అశ్వముపై నుండి పడి అనారోగ్యమునకు గురైన సమయమది. ఇంకా పూర్తిగా కోలుకోలేదు. నమాజ్ చదివించుచుండగా సాష్టాంగములోకి వెళ్లగా రేపు జుమాలో يٰرَبِّ اِنَّ قَوْمِی اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ مَهْجُوْرًا (అల్ ఫుర్ఖాన్:31) పై ప్రసంగించాలనే ఆలోచన నాకు కలిగినది.

అప్పుడు ఇటువంటి ఆలోచన ఏమియును లేకుండెను. ఈ సూక్తి చదివిన లేదా వినిన సంఘటన కూడ జరగలేదు. కాని ఎంత గట్టిగా ఈ ఆలోచన కలిగెననగా ఇది దేవుని వైపున ఒక ప్రేరణ అని నేను భావించితిని. ఇది ఎంత గట్టిగా ఏర్పడినదనగా అతి కష్టముతో దానిని నేను అణగదొక్కి నమాజ్ ముగించితిని. అనంతరం నేను నిద్రకు ఉపక్రమించగా అప్పుడు కూడ ఇదే ఆలోచన కలుగుచుండెను. నిద్ర లేచినప్పుడు, తరువాత కూడ ఇదే ఆలోచన యుండెను.

తుదకు నేను వజూ చేసుకొని నమాజ్‌కు బయలుదేరి, మెట్లతో క్రిందికి దిగగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) కలిసి ఇట్లనిరి. ఈనాడు నేను మిమ్ములను చాలా వెతికించినాను. మీరెక్కడికి పోయి యుంటిరి. నేను ఇంట్లోని యుంటిని. అన్వేషించు వ్యక్తితో ఏ తప్పిదము జరిగినదో లేదా ఏమైనదో తెలియదు, నేను ఇంటి నుండి బయటికి వెళ్లనే వెళ్లలేదని నేను తెలిపితిని.

# జుమా ప్రసంగము

పిల్లలు ఏదేని పని చేసినప్పుడు తల్లిదండ్రులు కొన్ని సార్లు గట్టిగా మందలింతురు. హద్దులు దాటి కఠినముగా వ్యవహరింతురు. మరి కొందరు పిల్లల తప్పిదములను హద్దులు దాటి విస్మరింతురు. తద్వారా పిల్లలు మంచి, చెడు వ్యత్యాసమును మరచిపోవుదురు. ఈ రెండు విషయములు పిల్లల సంస్కరణను ప్రభావితము చేయును. మాట మాటకు అకారణముగా, సాక్ష్యము లేకుండానే పిల్లలను మందలించుట వారిని తిరుగుబాటుదారులుగా చేయును. కొంత వయసు దాటిన తరువాత సమంజసమైన విషయమును కూడ ఖాతరు చేయరు. ప్రతి విషయములో పిల్లలకు అసమంజస పక్షపాతము వహించుట కూడ పిల్లల సంస్కరణపై ప్రభావము చూపును. బాల్యమును దాటి యవ్వనములో అడుగు పెట్టుచున్న పిల్లలలో ప్రత్యేకంగా. ఇటువంటి వ్యవహారములు, తండ్రుల వ్యవహారములు వారిని చెడగొట్టును. ఈ వయసులో పిల్లలకు నచ్చచెప్పేటప్పుడు సాక్ష్యాధారాలతో మాట్లడవలెను. నేడు పరిమిత పరిధిని దాటి పూర్తి దేశ లేదా ప్రపంచమంతటి ప్రభావము గల ఈ ప్రత్యేక కాలములో విధిగా పిల్లల సంస్కరణలో ఎక్కడ నిర్మలముగా మాట్లాడాలో, ఎక్కడ కఠినముగా వ్యవహరించాలో, ఎలా నచ్చచెప్పాలో ఆలోచించాలి. ఇది తండ్రుల బాధ్యత. తల్లులకు మాత్రమే వదలకూడదు.

ప్రపంచము నుండి దురాచారములను దూరము చేయుటకు, ఇస్లాం నిజమైన బోధనను చూపుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరి. కావున వారి లక్ష్యము ఇదే అయినప్పుడు వారి వ్యక్తిత్వము ద్వారా ఏదేని దురాచారము వ్యాపించే లేదా దురాచారము ప్రబలే అవకాశము ఎలా యుండును. (నవూజుబిల్లాహ్).

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 18 మార్చి 2016 ( 18 అమాన్ 1395 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

పిల్లలు ఏదేని పని చేసినప్పుడు తల్లిదండ్రులు కొన్ని సార్లు గట్టిగా మందలింతురు. హద్దులు దాటి కఠినముగా వ్యవహరింతురు. మరి కొందరు పిల్లల తప్పిదములను హద్దులు దాటి విస్మరింతురు. తద్వారా పిల్లలు మంచి, చెడు వ్యత్యాసమును మరచిపోవుదురు. ఈ రెండు విషయములు పిల్లల సంస్కరణను ప్రభావితము చేయును. మాట మాటకు అకారణముగా, సాక్ష్యము లేకుండానే పిల్లలను మందలించుట వారిని తిరుగుబాటుదారులుగా చేయును. కొంత వయసు దాటిన తరువాత సమంజసమైన విషయమును కూడ ఖాతరు చేయరు. ప్రతి విషయములో పిల్లలకు అసమంజస పక్షపాతము వహించుట కూడ పిల్లల సంస్కరణపై ప్రభావము చూపును. బాల్యమును దాటి యవ్వనములో అడుగు పెట్టుచున్న పిల్లలలో ప్రత్యేకంగా. ఇటువంటి వ్యవహారములు, తండ్రుల వ్యవహారములు వారిని చెడగొట్టును. ఈ వయసులో పిల్లలకు నచ్చచెప్పేటప్పుడు సాక్ష్యాధారాలతో మాట్లడవలెను. నేడు పరిమిత పరిధిని దాటి పూర్తి దేశ లేదా ప్రపంచమంతటి ప్రభావము గల ఈ ప్రత్యేక కాలములో విధిగా పిల్లల సంస్కరణలో ఎక్కడ నిర్మలముగా మాట్లాడాలో, ఎక్కడ కఠినముగా వ్యవహరించాలో, ఎలా నచ్చచెప్పాలో ఆలోచించాలి. ఇది తండ్రుల బాధ్యత. తల్లులకు మాత్రమే వదలకూడదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎలా సంస్కరణ చేసేవారో ఒక సంఘటన హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు తెలిపిరి. ఏ ఏ వస్తువులు ధర్మబద్ధమో ఏ ఏ వస్తువులు పవిత్రమో విశ్లేషించుచు  ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వివిధ జంతువులను విభిన్న పనుల కొరకు పుట్టించెను. కొన్ని చూచుటకు అందముగా కనిపించును. కొన్ని స్వరము కొరకు. వాటి స్వరము బాగుండును. కొన్ని భుజించుటకు, మాంసము మంచిగుండును. దాని మాంసములో ఏదేని వ్యాధికి చికిత్స చేయు శక్తి యుండును. జంతువు ధర్మబద్ధమైనదని చూచి మాత్రమే భుజించకూడదు. ఒక జంతువు మాంసము శరీరానికి హాని కలిగించకున్న కూడ ప్రభుత్వములు వాటిని వధించుటను నిషేదించుచున్నాయి. ఉదా॥ కొన్ని ప్రాణులు పంటలను నాశనంచేయు చీడ పురుగులను లేదా మానవులకు అనారోగ్యమును కల్గించే పురుగులను తింటూ ఉంటాయి. అదే విధముగా కొన్ని రకాల పక్షులు కూడ గలవు, పాకిస్థాన్‌లో కూడ కొన్ని పక్షులపై నిషేదాజ్ఞలు గలవు. ఎందుకనగా ఆ పక్షులు పంటలను నాశనం చేయు చీడపురుగులను తింటూ ఉంటాయి. మాంసం ప్రకారంగా అవి ధర్మబద్ధమైనను, పరిశుద్ధమైనను మానవజాతి ప్రయోజనం దృష్టియందుంచుకొని ఆ పక్షుల మాంసంను సేకరించుటను నిలిపివేసిరి. నిస్సందేహముగా ధర్మబద్ధమైనను, పవిత్రమైనను ఎక్కువ లాభము ఎందులో గలదని కూడ చూడవలెను. స్వలాభము కొరకు మానవ లాభమును వీడుదురా లేదా మానవ లాభము కొరకు స్వలాభమును వీడుదురా చూడవలెను. ఎందుకనగా వాటిని తినడంతో మానవుడు కొన్ని ఇతర లాభములను కోల్పోవును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లు తెలిపిరి. నాకు బాల్యములోనే ఈ పాఠము నేర్పబడెను. నేను బాల్యములో ఒక రామచిలుకను వేటాడి తీసుకొచ్చితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దానిని చూచి ఇట్లనిరి. మహ్మూద్! దీని మాంసము నిషేధితమైనది కాదు, అయినను అల్లాహ్ తఆలా ప్రతి పక్షిని తినుటకు పుట్టించలేదు. కొన్ని అందమైన పక్షులు చూచుటకు గలవు. వాటిని చూచి ఆనందము కలుగును. కొన్ని పక్షులకు మంచి స్వరము ప్రసాధించెను. వాటి స్వరమును విని సంతోషము కలుగును. కనుక అల్లాహ్ తఆలా మానవుని ప్రతి జ్ఞానేంద్రియానికి ఒక ప్రత్యేక వరమును ప్రసాదించెను. వాటన్నిటిని కేవలం నాలుక కొరకే ఉపయోగించరాదు. అనగా తన నాలుకకు రుచి కలిగించుటకు ప్రతి జంతువును వధించడం, ఆరగించడం  భావ్యం కాదు. వాటి ఇతర ప్రయోజనాలను కూడ దృష్టి యందుంచుకోవాలి, కేవలం ఆహార దృష్టితోనే వాటిని చూడకూడదు. మరల వారు (అ.స) ఇలా తెలిపిరి. చూడు ఈ రామచిలుక ఎంత అందముగా ఉన్నదో, చెట్లపై కూర్చొని ఉండును, చూపరులకు కనివిందు చేయును.

సంస్కరణకు ఇదో చక్కని పద్ధతి. హృదయమును ప్రభావితము చేయడమే కాక ఏది ధర్మబద్ధమో ఏది పవిత్రమో జాగ్రత్త పడాలను అల్లాహ్ తఆలా ఆజ్ఞను గుర్తుంచుకోవచ్చును. అల్లాహ్ తాలా ధర్మబద్దమైన, పరిశుద్ధమైన వాటిని సేకరించుటకు ఆజ్ఞాపించినను, పరిశుద్ధత యొక్క భావం కొన్ని సందర్భాలలో మారుతుండును. కావున ఏ జంతువులు, ఏ పక్షులు ఇతర ప్రయోజనాలను చేకూర్చుతున్నాయో, లేదా ఇతర ప్రాంతాలలో ప్రయోజనంను చేకూర్చుతున్నాయెూ అవి ధర్మబద్ధమైనను వాటిని వధించకూడదనే నిషేధాజ్ఞలు గలవు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు

తఆలా అన్‌హు ప్రస్తావించిన మరి కొన్ని సంఘటనలను ప్రస్తావింతును. ప్రపంచము నుండి దురాచారములను దూరము చేయుటకు, ఇస్లాం నిజమైన బోధనను చూపుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరి. కావున వారి లక్ష్యము ఇదే అయినపుడు వారి వ్యక్తిత్వము ద్వారా ఏదేని దురాచారము వ్యాపించే లేదా దురాచారము ప్రబలే అవకాశము ఎలా యుండును. (నవూజుబిల్లాహ్). హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా తమ చిత్రము తీయించిరి. కాని ఒక పోస్టు కార్డు మీద వారి చిత్రము ముద్రించినప్పుడు ఇందుకు అనుమతి ఇవ్వరాదని వారనిరి. ఇటువంటి కార్డును ఎవరు కొనుగోలు చేయకూడదని జమాఅత్‌ను ఆదేశించిరి. అనంతరం ఇలా చేయుటకు ఎవరు సాహసించలేదు. కాని నేడు కొన్నిచోట్లలో కొన్ని ట్వీట్స్‌లలో, వాట్సప్‌లలో ఎక్కడి నుండో ఆ కార్డును తీసి వ్యాపింపజేయుటకు ప్రయత్నించుచున్నారు. పాత కార్డులో ఏదో ఒక కాలములో సంభవించెను. ఎక్కడి నుండో లేదా తమ పూర్వీకుల నుండి లేదా ఒక దుకాణము నుండి లేదా పుస్తకముల పాత దుకాణము నుండి కొందరు కొనుగోలు చేసిరి. ఇది తప్పుడు పద్ధతి. దీనిని ముగించవలెను. సుదూర ప్రాంతముల ప్రజలు ప్రత్యేకంగా ఐరోపా వాసులు ముఖము ద్వారా వ్యక్తిత్వంను గుర్తించగలరు. కావున వారు వారి (అ.స) చిత్రమును చూచి సత్యమును అన్వేషింతురు లేదా పరిశోధింతురని వారు చిత్రము తీయించిరి. కొందరు కార్డు మీద చిత్రము ముద్రించి వ్యాపారము చేయుదురని వారు గ్రహించినప్పుడు దీని ద్వారా దురాచారము వ్యాపించడం మొదలగునని వారు భావించిరి. ఇలా దురాచారము వ్యాపించకూడదని వారు కఠినముగా వారించిరి. కొన్ని చోట్ల వారు వీటిని వృధా చేయించిరి. చిత్రముల వ్యాపారము చేయువారు అధిక ధరలు వసూలు చేయుచున్నావారు శ్రద్ధ వహించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రములో రంగులు నింపేవారు కూడ కొందరున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కలర్ గల ఏ చిత్రము లేదు. ఇది పూర్తిగా పొరపాటు. ఈ విషయములో జాగ్రత్త పడవలెను. ఇదే విధముగా ఖలీఫాల చిత్రము (ఫోటో) ల దురుపయోగము నుండి దూరముండవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు సమక్షములో ఒక అభిప్రాయ సేకరణ సభలో సినిమా, బయోస్కోప్ గురించి చర్చ మొదలైనది. సినిమా లేదా బయోస్కోప్ లేదా ఫోనోగ్రాఫ్ ఉనికి పరంగా తప్పా ? ఒప్పా ? అని అనలేము. ఫోనోగ్రాఫ్ స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విన్నారు. దాని గురించి వారు స్వయముగా ఒక పద్యము వ్రాసి, చదివించిరి, అనంతరం ఇక్కడి హిందువులను పిలిపించి ఆ పద్యము వినిపించిరి. ఆ పద్యములోని రెండు చరణములు ఇట్లు గలవు.

آواز آرہی ہے یہ فونوگراف سے　　　ڈھونڈو خدا کو دل سے نہ لاف وگزاف سے

(అనగా దేవున్ని నామమాత్రముగా కాక హృదయపూర్వకముగా అన్వేషించుము! అని ఈ ఫోనోగ్రాఫ్ నుండి ధ్వని వచ్చుచున్నది.) కనుక సినిమా పూర్తిగా చెడు కాదు. అక్కడికి పోవుట పాపమైతే కాదు కదా అని ప్రజలు అనేక ప్రశ్నలు వేయుదురు. అది దుష్టమైనది కాదు. కాని ఈ కాలపు స్థితులు ప్రవర్తనలను చెడగొట్టు విధముగా యున్నవి. ఒక చిత్రము పూర్తిగా ప్రచారపర లేదా విద్యాపరమైనచో, అందులో ఎలాంటి నాటకం లేనిచో అభ్యంతరమేమి యుండదు. ఎలాంటి డ్రామా యుండకూడదు. వారు అనగా ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ప్రచారములో కూడ నాటకం మంచిది కాదు, తప్పుడు పద్ధతి అని నా అభిప్రాయము. ఎమ్.టి.ఏ. ప్రసారాలలో కొన్ని సార్లు మ్యూజిక్ కూడ వచ్చినచో అభ్యంతరమేమిటని లేదా వాయిస్ ఆఫ్ ఇస్లాం అనే రేడియో మొదలైనది, అందులో కూడ అని చెప్పేవారు కొందరున్నారు. వారికి కూడ స్పష్టమైన వైఖరి ఇందులో గలదు. ఈ విషయములను, ఈ దురాచారములను అంతము చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరి. వారి ఉద్దేశము ప్రకారము మన ఆలోచనలను మరల్చవలసిన అవసరమున్నది. నూతన పరిశోధనలతో లబ్ధి పొందుట నిషేధము కాదు. దురాచారములు కూడ కాదు. వాటి దురుపయోగమే దురాచారమగును. డ్రామా రూపంలో ప్రచార లేదా బోధన కార్యక్రమము సిద్ధము చేసినచో వాటి ప్రభావము పడునని కొందరందురు. ఒక్క తప్పుడు విషయములో మీరు ప్రవేశించినచో లేదా తప్పుడు విషయమును తమ కార్యక్రమాలలో ప్రవేశపెట్టినచో అనంతరం వందలాది దురాచారములు వాటంతట అవే ప్రవేశించునని వారు గర్తుంచుకోవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌ను కూడ బహుశా సంగీతంతో చదువుటను ఇతరులు భావ్యముగా భావింతురు. కాని ఒక అహ్మదీ దురాచారములకు వ్యతిరేకంగా యుద్ధము చేయవలెను. కనుక ఈ విషయముల నుండి మనము దూరముండవలెను, దూరముండుటకు చాలా ప్రయత్నము చేయవలెను.

ఒక అహ్మదీయేతరుడు ఒక పత్రికలో హాస్య ప్రధమైన ఒక వ్యాసంను ప్రచురించెను. ఆ వ్యాసం ద్వారా మౌల్వీల మూర్ఖత్వం కూడ బహిర్గతమగుచున్నది. అంతేగాకా ఇలాంటి వ్యాసాల ద్వారా వారి ఆలోచన ధోరణి కూడ మనకు తెలియును. కాని వారు వారి ఇలాంటి ఆలోచనలను సబబుగానే భావించుదురు. వ్రాసే వారు ఈ విధముగా వ్రాసిరి, ఒక ప్రదేశంలో ఒక అరభీ గాయకుడు అరబీలో మ్యూజిక్‌తో పాటలు పాడుచుండెను. మౌల్వీని కూడ ఆ ప్రదేశమునకు తీసుకొనివెళ్ళిరి, అచట మౌల్వీ మైకంతో ఊగుతూ, తూగుతూ సుబహానల్లాహ్, సుబహానల్లాహ్, మాషాఅల్లాహ్, అల్లాహ్ అక్బర్ అని అంటు ఆ పాటను వినసాగెను. అందుకు అచట ఉన్న వారందరు మౌల్వీగారు ఆ అరభీపాటను వింటు అంతగా ఎందుకు ఊగూతున్నారని ప్రశ్నించిరి. అందుకు ఆ మౌల్వీ చూడండి అతడు ఖుర్‌ఆన్‌ను ఎంతటి మధురమైన స్వరంతో పఠించుచున్నాడో, మీకు తెలయడం లేదా? అని సమాధనం ఇచ్చెను. అరభీలో ఉన్నందున అతడు ఆ పాటను ఖుర్‌ఆన్‌గా భావించెను. ఈ దురాచారములు వ్యాపించినప్పుడు ఆలోచనలు ఇదే విధముగా మారును.

వైద్యుల ప్రస్తావనలో వారొక చోట ఇట్లనిరి. డాక్టర్లు రోగికి వైద్యం చేస్తు మా రోగులకు మేమే వైద్యం చేగలమని ఊహించుకుంటారు. ఇతరులతో సలహాలు తీసుకోవలసిన అవసరం లేదని భావించుకొంటారు. ప్రత్యేకించి భారతీయ వైద్యులు ఇతరులతో సలహాలు తీసుకోరు. భారత వైద్యులలో 99 శాతం మంది ఇతరులతో సలహా తీసుకొనుటను అవమానముగా భావించువారున్నారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరో చోట ఇలా తెల్పిరి, వారి వైద్యులు అనుభవంలో ఇతర అసిస్టెంట్ సర్జనుల కన్న గొప్పవారైనను వారికి ఇతరులతో సలహాలు తీసుకోవలసిన అవసరం లేదని నేను భావించుచ్నునను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విధానం ఈ క్రింది విధముగా గలదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి తెలిపిరి. 1918 లో అనారోగ్యమునకు గురైనప్పుడు నేను కూడ స్వయముగా అటులనే నడుచుకొంటిని. డాక్టర్లు, వైద్యులందరిని సమావేశపరచి డాక్టర్ల, వైద్యుల మందులను సేకరించేవాడిని. ఎవరి మందులతో లాభము కలుగునో ఎవరికి తెలుసు. ఒక డాక్టరు తనను తాను దేవునిగా భావించినచో భావించవచ్చును. కాని మేము అతన్ని మానవుడనే భావించెదము. ఈ విధానంపై నేటి డాక్టర్లలో కొందరు ఇతరులతో ఎందుకు వైద్యం చేయించుకుంటున్నారని అసంతృప్తిని వ్యక్తం చేస్తుంటారు, ఇది చాలా తప్పుడు విధానం.

మొక్కలతో వైద్యము చేసే సాధారణ వ్యక్తులు వైద్యులు కాకపోయినను కొన్ని సార్లు తమ ఔషధములతో చికిత్స చేయుదురు. రోగికి మంచి వైద్యము చేయుదురు. వైద్యులు విఫలమైన చోట, చికిత్స చేయలేని సమయమున వీరి ఉపాయములు పనికివచ్చును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. సయ్యద్ అహ్మద్ నూర్ కాబ్లీ గారి ముక్కుపై ఒక గాయముండెను. వారు అనేక చోట్ల చికిత్సలు చేయించిరి. లాహోర్‌లో గల మియో ఆసుపత్రిని సంప్రదించిరి. కారణమేమిటో తెలుసుకొనుటకు ఎక్స్ రే తీయించి చికిత్స చేయించిరి. కాని గాయము మరింత తీవ్రమైనది. చివరికి పేషావర్ వెళ్లి ఒక మంగలి వ్యక్తితో చికిత్స చేయించిరి. అతడు మూడు రోజులు మాత్రమే మందులు తినిపించగా గాయము మానిపోయినది. నేడు కూడ ఇలాంటి ఔషదములతో వైద్యం చేయు అనేక నిపుణులున్నారు. ఆ ఔషద చికిత్సలను సజీవముగా యుంచినచో భవిష్యత్తులో క్రొత్త క్రొత్త వృత్తులు జారీ కావచ్చును. సజీవంగా ఉంచడం అనగా ఆ ఔషద చికిత్సలలో అన్వేషణ ప్రారంభించి ఈ ప్రకృతి వైద్యం వైపు శ్రద్ధ చూపవలెను. మరియు ఆ చిట్కాలను అందరికి అందుబాటులో తీసుకరావలెను. కాని మూడవ ప్రపంచ దేశాలలో ఈ చిట్కాలను తెలసినవారు వాటిని ఇతరులకు నేర్పించుటకు ఇష్టపడరు. అందువలనే ఈ వైద్యం వృద్ధి చెందడం లేదు. ఒకవేళ ఈ వైద్యం వైపు ప్రజలు ఆసక్తి చూపినచో వీటిలో అనేక నిపుణతలను సాధించుకోవచ్చును. మరల వారు ఇలా తెల్పిరి, ఈ వెముకలను సరిచేయు నిపుణతనే పరిశీలించినచో ఉస్తాద్‌లు, మంగలి వారు ఈ నైపుణ్యంను తెలుసుకొని యున్నారు. తద్వారా వారు పాతబడిన నొప్పులను, వంకర తిరిగిన వెముకలను వారు సరిచేస్తు ఉంటారు. కొందరు ఈ వైద్యంలో చాలా నైపుణ్యంను కల్గియున్నారు. మరికొందరు ఏకంగా సక్రమంగా ఉన్న వెముకలను కూడ విరుచుతారు. కాని కొందరు వెముకలను సరిచేయుటలో నైపుణ్యంను సాధించినారు. ఆ విద్యను నేర్చుకొని వ్యాపింపజేయుటకు ప్రయత్నించవలెను. మరల వారు ఇలా తెల్పిరి, పూర్వపు కాలంలో ఈ చిట్కాలు తెలిసిన వారు చాలా వరకు పిసినిగొట్టు తనంను ప్రదర్శించేవారు. ఏవరు కూడ ఇతరులకు ఆ చిట్కాలను నేర్పేవారు కాదు. అందువలనే ఆ వైద్యచిట్కాలు కనుమరుగు అయినాయి. కాని ఐరోపా వారు ఇందుకు భిన్నంగా ఉందురు. అంతేగాకా వారు వారికి తెలసిన విద్యను వ్యాపింపజేయుటకు ప్రయత్నించెదరు. దీని ద్వారా వారు అధికంగా కూడ ఆర్జించెదరు. కొన్ని మందులపై కొంత కాలం వరకు హక్కును కల్గియున్న ఆ తరువాత దానిని వారు సాధారణం చేయుదురు.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక మంగళి వ్యక్తి సంఘటన వినిపించేవారు. అతని వద్ద యున్న ఔషధముతో పెద్ద పెద్ద గాయములను మానిపించేవాడు. దూర దూర ప్రాంతాల నుండి వైద్యం కొరకు ప్రజలు అతడి వద్దకు వచ్చేవారు. అతని కుమారుడు ఔషధము అడిగినచో ఇది తెలిసిన వారు ప్రపంచములో ఇద్దరు యుండకూడదని అనేవారు. కావున నా దగ్గర విద్య గలదు, యుండనివ్వు. కుమారునికి చెప్పకూడదు. చివరికి అతడు వృద్ధాప్యమునకు చేరి, తీవ్ర అనారోగ్యమునకు గురయ్యెను. జీవితముపై నమ్మకము లేదు, ఇప్పుడైనా చెప్పమని అతని కుమారుడు అడిగెను. నేను చనిపోతానని నీవు భావించినచో చెప్పుతాను. అని చెప్పబోయి మరల ఆగి ఏమో నేను స్వస్థత పొందుతాను కావచ్చును, అని చెప్పకుండా ఉండిపోయెను. కాని కొన్ని గంటల తరువాత అతడు ప్రాణము వీడెను. అతని కుమారుడు అడిగి అడిగి తెలుసుకోనుటకు ప్రయత్నించినను ఫలితము లేకుండెను. తన తండ్రి మొండివైఖరి వలన అతడు ప్రయోజకుడు కాలేక పోయెను, అతని మాటలు ప్రయోజనం చేకూర్చలేకుండెను, చివరికి అతని విద్య అతనికి ప్రయోజనం చేకూర్చలేకపోయెను. మరల వారు ఇలా తెల్పిరి, లోభితనము ప్రగతికి గాక అవమానమునకు కారణమగును. కనుక ఇటువంటి విషయములలో అనగా విద్యాపరమైన విషయములలో లోభితనము భావ్యము కాదు. దానిని వ్యాపింపజేయవలెను. లోభితనం వలన కొన్ని సందర్భాలలో కొన్ని కుటుంభాలే నాశనం అవుతుంటాయి. ఈ వృత్తులను, పనులను నేర్పుట వలన నష్టము వాటిల్లదు. లాభదాయకమే. దీనితో విద్య పెరుగును. అంతమగుచున్న విద్యలు ప్రగతి చెందాలని నేను ఆశించుచున్నాను. వైద్యులు కొన్ని చోట్ల గర్వమునకు కారణమగుదురు. ఇతరులకు ఈ గర్వము వలన ఇబ్బంది కలుగును. కొన్ని సార్లు మూర్ఖత్వము విద్యను అంతమొందించును. ప్రపంచమునకు లభించు లాభము నుండి ప్రపంచము దూరమగును. అభివృద్ధి చెందని లేదా అభివృద్ధి చెందుచున్న దేశములలో ఇది సాధారణం. ఈ మూర్ఖత్వమును దూరము చేయుటకు అహ్మదియ్య జమాఅత్ ప్రత్యేక దృష్టి సారించవలెను. మానవుని స్వభావములు విభిన్నముగా యుండును. కొందరు వినమ్రతలో చాలా ముందుందురు. ప్రతి విషయమును విశాల హృదయముతో నమ్ముతారు. కొందరు తొందర పడుదురు. దురుద్దేశము లేకున్నను విమర్శింతురు. లేదా విమర్శ గల రీతిలో మాట్లాడుదురు. ఇటువంటి వ్యక్తుల గురించే మాట్లాడుచు హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో ఒక సారి ఇద్దరు విభిన్న స్వభావికులు ఏకమైరి. అనగా ఒక చోట చేరిరి. 4 ఏప్రిల్ 1905లో వచ్చిన భయంకర భూకంపము సందర్భమున హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు భూకంపముల గురించి అధికముగా దైవవాణీలు అందెను. ఇప్పుడు భూకంపములు సంభవించునని వరుసగా దైవవాణీలు అందెను. దైవవాణిని గౌరవించుచు వారు తమ తోటకు వెళ్లిపోయిరి. మహమ్మారితో భయపడి హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తోటకు వెళ్లినారని ఆనాడు కూడ అనేక అవివేకులు అంటుండేవారు. వాస్తవానికి మహమ్మారితో భయపడి హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ గృహమును వీడలేదు. ఆ సమయంలో భూకంపములను గూర్చి అనేక సార్లు దైవవాణిలు అందుచుండెను. అందువలన కొన్ని రోజుల వరకు తోటలో నివాసం ఉండవలెనని నిర్ణయించుకొనిరి. ఇతర మిత్రులను కూడ వారు (అ.స) తోటలోనే ఉండమని సూచించిరి.

తొందరపాటు గల వ్యక్తులు ఆలోచించకుండా విమర్శలు చేయుదురు. మిత్రులు వీటి నుండి దూరముండవలెను. ఖుత్బా ఇల్హామియా సమయమున హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఏ విధముగా హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు చూచిరో వివరించుచు ఇట్లనిరి. అల్లాహ్ తాలా హ(జ్రత్ మసీహ్ మౌవూద్(అ.స) నకు మీరు అరబ్బిలో పండుగ ప్రసంగమును ప్రసంగించవలెనని, అల్లాహ్ తాలా నుండి వారికి ఇందుకు తగన విద్యను అందంచబడునని తెలుపడం జరిగినది. గతంలో ఎన్నడు వారు అరబ్బిలో ప్రసంగించలేదు, అయినను వారు ప్రసంగించటడం ప్రారంభించిరి, నా వయసు తక్కువగా యున్నందున నేను అరబ్బి అర్థము చేసుకోకున్నను నాకింకా మంచిగా గుర్తున్నది. వారి స్థితి ఎంత అందముగా, కాంతివంతముగా యుండెననగా ఒక్క అక్షరము అర్థము చేసుకోకున్నను మొదటి నుండి చివరి వరకు పూర్తిగా విన్నాను.

మస్జిద్ ముబారక్ ఖాదియాన్ ప్రాముఖ్యతను వివరించుచు హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఒక సంఘటన తెలిపిరి. ఈ విషయం అల్ ఫజల్ ప్రతికలో కూడ ఒక రిపోర్ట్‌గా ప్రచురించడం జరిగనది. ఖుత్బా ఇల్హామియాతో వెలువడిన కరపత్రముతో మస్జిద్ ముబారక్ ఏదో తెలియదని కొందరు మిత్రులు అనిరి. అందుకు హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఖుత్బా ఇల్హామియా తెప్పించుకొని చదివిరి. అది హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్మించిన ఈ మస్జిదే అని తెలిపిరి. అనంతరం ఈ క్రింది కథనమును ప్రస్తావించిరి. ఒక సారి ఉమ్ముల్ ముమినీన్ అస్వస్థతకు గురైరి. సుమారు 40 రోజులు అనారోగ్యముగా యుండిరి. ఒక రోజు ఈ మస్జిద్ గురించి దైవవాణి గలదని హ(జ్రత్ అఖ్దస్ తెలిపిరి. దీని సంక్షిప్త పదములు వారు తెలిపిరి. అసలు దైవవాణి ఇట్లు గలదు. مبارِك ومبارَك وكل امر مبارَكٍ يجعل فيه- ఈ మస్జిద్ గురించి ఈ దైవవాణి అందినందున ఇందులోకి వెళ్లి మందులు ఇస్తానని తెలిపిరి. అక్కడికి మస్జిదులోకి వెళ్లి హ(జ్రత్ అమ్మాజాన్ గారికి మందులిచ్చిరి. రెండు గంటలలోపే ఉమ్ముల్ ముమినీన్‌కు స్వస్థత కలిగెను.

ధర్మ సేవ హక్కు చెల్లించాలని, అందు కొరకు ప్రయత్నం కొనసాగించాలని వైద్యులకు ఈ విధముగా ఉపదేశించిరి. రోగులపై సత్యము, వాస్తవము చాలా త్వరగా ప్రభావము చూపునని అనిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒక వైద్యుడు నేను ఏ విధముగా ధార్మిక సేవను చేయగలనని ప్రశ్నించగా, రోగి హృదయము నిర్మలముగా యున్నందున అది మంచి సందర్భము, కావున ఆ సమయంలో వారికి జమాఅత్‌ను గూర్చిన ప్రచారం చేయవలెనని సమాధానం ఇచ్చిరి.

ఈ ధోరణిని ఈ కాలపు వైద్యులు కూడ అనుసరించవలెను. ఇదే ధోరణి, ఆచరణ ధనము సంపాదించడంతో పాటు అల్లాహ్ తఆలా అనుగ్రహములను పొందుటకు కూడ కారణమగును.

ముసుగు సమస్యను ఇక్కడ పశ్చిమ దేశములలో ఈ కాలములో ఎంతో ఆందోళనకరంగా లేవనెత్తుచున్నారు. స్త్రీల హక్కుల పేరిట లేదా ఉగ్రవాదమును అంతము చేయు పేరిట అనవసరముగా ఇస్లాంను నిందకు గురిచేయుచున్నారు. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో దీని విభిన్న కోణములను ప్రస్తావించెను. ఎటువంటి ముసుగు ధరించవలెను, ఏ ఏ పరిస్థితులలో ధరించవలెను. ఇందులో స్త్రీ అందమును బహిర్గత పరచుటకు الا ما ظهر منها అనెను. దీనిని వివరించుచు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఉపదేశము గలదు. దానిని హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు ప్రస్తావించిరి. الا ما ظهر منها అనగా తనంతట తానే బహిర్గతమయ్యేది. విధిలేక, దాగనిది అనగా కృత్రిమముగా కాక శరీర పరంగా బహిర్గతమగు విషయము. ఉదాహరణకు పొడుగు కూడ ఒక అందమే. కాని దానిని దాచుట అసాధ్యము. దానిని బహిర్గతము చేయుటను శాసనము నివారించదు. వ్యాధి వలన. అనగా ఒక అవయవమును వైద్యునికి చూపవలసి వచ్చును. దానిని చూపించవచ్చును. పవిత్ర ఖుర్ఆన్ దృష్ట్య మరియు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్ట్యఈ విషయంలో ఎంతట స్వాతంత్ర్యము గలదనగా, ఒకవేళ డాక్టర్ ఏ మహిళనైన ముఖంపై ముసుగు వేసుకోవడం వలన నీ ఆరోగ్యం క్షీణించునని, అందుకై ముఖంపై ముసుగు లేకుండ ఉదయం, సాయంత్రం పచార్లు చేయమని సూచించినచో ఆ మహిళ తన ముఖంపై ముసుగు లేకుండానే పచార్లు చేయుట సమంజసంగానే భావించడమైనది. అంతేగాకుండ కొందరు శాసనవేత్తల (ఫుఖ్హా) దృష్ట్యా ఏ మహిళకైన ప్రసవ సమయంలో మహిళ డాక్టర్ అందుబాటులో లేనిచో సమయం మించిపోవుచున్న తరుణంలో ప్రాణానికే అపాయం అని తెలిసినచో పురుష డాక్టర్‌తో ప్రసవం చేయించుకోవడం కూడ సమంజసమే. ఒకవేళ ఆ మహిళ అందుబాటులో ఉన్న పురుష డాక్టర్‌తో ప్రసవం చేయించుకోకుండ మరణించనచో దేవుని దృష్టిలో ఆ మహిళ మరణం ఆత్మ హత్య చేసుకున్న పాపిగా భావించబడును. అంతేగాకుండ ఈ అవకాశం వ్యవసాయం చేయు మహిళ రైతులకు కూడ గలదు. ఇందుకు గల ఉదాహరణలను గతంలో కూడ ఇవ్వడం జరగినది. ఒకవేళ ఆ మహిళలు వారి భర్తలకు వ్యవసాయంలో సహాయం అందించకుండా ఉన్నచో వారి జీవనోపాధి, వారి మనుగడ రెండు కొనసాగవని హ(జ్రత్ ముస్లెహ్ మౌవూద్( ర.అ) తెల్పిరి. కావున ఇవన్నియు الا ما ظهر منها కోవకు వచ్చును. అందువలనే ఇస్లాం స్వాతంత్ర్యము ఇచ్చెను, కాని హద్దులు కూడ విధించెను. పూర్తిగా విచ్చలవిడిగా వీడలేదు. కొన్ని అంతరాయముల వలన ముసుగును తగ్గించు అనుమతి గలదు. కాని అకారణముగా ఇస్లాం ఆదేశములను వీడకూడదని కూడ నివారించబడెను. స్వాతంత్ర్యము పేరిట నిర్లజ్జతను ఇస్లాం అనుమతించలేదు.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ధార్మిక పరిజ్ఞానమును ప్రస్తావించుచు హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. ఇస్లాం సమస్యలకు గల పరిష్కారం ధార్మిక పరిజ్ఞానంపై ఆధారపడి యున్నది. వీటిలో సూక్ష్మమైన రహస్యములుండును. వాటిని అర్థము చేసుకోనంత వరకు మానవుడు కొన్ని సార్లు మోసపోయి దుర్మార్గములో పడును. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకసారి ఒక సభలో ఇట్లనిరి. మానవుడు ధర్మబద్ధతతో వ్యవహరించినచో వంద వివాహములు చేసుకోవచ్చును. ఈ విషయం మన సంస్థకు చెందిన ఒక పత్రికలో కూడ ప్రచురించబడినది. అందువలన ఈ విషయముపై అనగా హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమతం ఇదియే నని, నలుగురు అనే ఆంశంపై ఎలాంటి నిబంధన లేదని చర్చ కొనసాగుచుండెను. నలుగురుపై నిబంధన లేదని పురుషులు

సంతోషించుచుండిరి. ఎవరైన ఎన్ని వివాహములైన చేసుకోవచ్చని ఆలోచించు కొనుచుండిరి. అప్పుడు బయట చర్చించబడుచున్న ఈ విషయంను హ్రజత్ మీర్ నాసిర్ నవాబ్ సాహెబ్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వరకు చేరవేసి, ఈ ప్రకటణ ద్వారా మీ అభిప్రాయం ఏమిటని అడిగిరి. అందుకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకవేళ ఏవరి శ్రీమతి అయిన మరణించినచో, మరేదైన కారణం వలన విడాకులు తీసుకున్నచో అట్టి వ్యక్తి మరల వివాహం చేసుకోవచ్చును. ఈ విధముగా వంద వివాహాముల వరకు చేసుకోవచ్చునని, ఇందులో ఎలాంటి నిషేదం లేదని నా అభిప్రాయమని సమాధానం ఇచ్చిరి. ఈ అభిప్రాయం ద్వారా వారు (అ.స) కొందరి తప్పుడు ఆలోచనలను ఖండించివేసిరి. ఈ ఆంశం మరోక ఆంశం ఆధారంగా చర్చించబడుచున్నది. కొన్ని సందర్భాలలో సంభాషణలలో గల ఆంతర్యము ఏమిటని ఆలోచించకుండ కొందరు వ్యక్తులు తిర్మానించబడినదని ప్రకటించుకొంటారు. ఈ ఆంశం చర్చకు రావడానికి గల కారణం కొన్ని ధర్మాలలో ఒకసారి వివాహం జరిగిన తరువాత ఎదుటి వ్యక్తి మరణించిన లేదా విడాకులు తీసుకున్న మరల వివాహం చేసుకోకూడదనే నిసేదాజ్ఞాలు గలవు. అందువలనే వారు (అ.స) అట్టి ఆలోచనలు గల వ్యక్తుల అభిప్రాయాలను ఖండించుటకై వారు (అ.స) తమ అభిప్రాయంను ఈ విధముగా తెల్పిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ వాక్కు విపులీకృతం గానిచో, కొంత కాలం తరువాత హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమతం ఇదియేనని, కేవలం దైవభీతి ఉన్నచో ఎన్ని వివాహాలనైన చేసుకోవచ్చును అని భావించుకొనేవారు. నేటి రోజులలో పురుషులు ఒకటి ,రెండు వివాహాలు చేసుకోగానే ధైవభీతిని వదలి వేయుచున్నారు. కాని ఈ విషయంలో దైవభీతి తప్పనిసరి. ఈ విషయంలో హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వివరించెను. నాలుగు వివాహములకన్న ఎక్కువ వివాహములు చేసుకోవచ్చుననే అభిమతం చాలాకాలం వరకు హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (ర.అ) గారికి ఉండేది. ఆరోజులలో ఖాదియాన్‌లో కొద్దిసంఖ్యలోనే అహ్మదీయులు ఉండేవారు, పరస్పరం కలుసుకునేవారు, అందువలనే ఈలాంటి ఆంశాలపై అధికంగా చర్చించుకునేవారు. ఆ రోజులలోనే ఒకసారి ఈ ఆంశం కూడ చర్చకు వచ్చినది. హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లనిరి. నలుగురు భార్యల పరిమితం శాసనము ద్వారా నిరూపితము కాలేదు. హ్రజత్ ఇమామ్ హసన్ 18 లేదా 19 వివాహములు చేసుకున్నట్లు అబూదావూద్ హదీసొకటి ప్రస్తావించిరి. ఆ సమయంలోనే ఆ సమావేశంలో కూర్చున్న ఒకరు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమతం ది కాదని వారి అభిప్రాయంను తెల్పిరి. అందుకు ఈ విషయం పూర్తిగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దృష్టికి తీసుక రాలేదని అభిప్రాయపడి మరొక వ్యక్తితో హ్రజత్ ప్రధమ ఖలీఫాగారు హ్రజత్ ఇమామ్ హసన్‌ను గూర్చిన హదీసు గల ఆధారంను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చూపించుటకు పంపిరి. హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి, ఆ వ్యక్తి ఆ హదీసు పుస్తకమును తన చంకలో పెట్టుకొని చక చకా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వెళ్ళుచుండగా నేను చూసితిని. విషయం ఏమిటని నేను ప్రశ్నించగా మౌల్వి గారు ఈ విషయంను గూర్చి హ్రజత్ గారి అభిప్రాయమును తెలుసుకొనుటకు నన్ను పంపిరి. ఈ విషయం ఎంత సున్నితమైనదనగా ప్రతి ఒక్కరు సమాదానం కొరకు వేచి యుండిరి. నేను కూడ సమాధానం కొరకు అతనిని ప్రశ్నించిన చోటే నిలబడి అతని తిరుగు రాక కోసం ఎదురు చూస్తు ఉన్నాను. ముందుగా సంతోషంతో, ఆనంధంతో వెళ్ళినప్పటికి, కొంత సమయం తరువాత అతను తల దించుకొని రావడంను గమనించాను. ఏమైనదని అతనిని ప్రశ్నించగా భార్యలందరు ఒకే సమయంలో ఉన్నారని ఎక్కడ రాసి ఉన్నదో మౌల్వి గారినే చూపమని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధానం ఇచ్చినట్లు తెలిపెను. నలుగురు భార్యల కంటే ఎక్కువ భావ్యము కాదని ఈ విషయము అనంతరం చర్చకు రాలేదు. ఇందులో కూడ షరతులు గలవు. అన్నిటిని మించి ధర్మబద్ధత షరతు గలదు.

ఇమామ్ పిలుపును సత్వరమే ఆచరించాలనే విషయము గురించి తెలుపుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇమామ్ ఆదేశానికి భిన్నంగా వ్యక్తుల ఆదేశాలకు ఎలాంటి ప్రాముఖ్యత ఉండదు. దైవ ప్రవక్త పిలుపు మీ చెవులలో పడగానే వెంటనే సమాధానమిచ్చుట మీ కర్తవ్యము. దానిని ఆచరించుటకు పరుగెత్తుము. ఇందులో మీ ప్రగతి దాగియున్నది. అంతేగాకా ఒకవేళ ఏ వ్యక్తి అయిన నమాజ్ చదువుచున్నను నమాజ్‌ను వీడి దైవ ప్రవక్త పిలుపుకు సమాధానమివ్వవలెను. దైవానుగ్రహం వలన మన జమాఅత్‌లో ఇందుకు తగిన అనేక ఉదాహారణలు గలవని హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) తెల్పిరి. ఒకసారి హ్రజత్ ప్రధమ ఖలీఫాగారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పిలుపు మెరకు వెంటనే చదువుచున్న నమాజ్‌ను వదిలివేసి వారి సన్నిదిలో ఉపస్థితి అయి,ఈ విధానంను ఆచరించి చూపిరి. అదే విధముగా మీర్ మహదీ హుసేన్ మరియు మియాఁ అబ్దుల్లా సన్నూరి గార్లు కూడ ఈ విధానాన్ని ఆచరించి చూపిరి. కొందరు దీనిని విమర్శించిరి. అందుకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని చదివిరి.

(అన్నూర్:64) అనగా మీ మధ్య ప్రవక్త మీకు పిలుచుటను మీరు ఒకరికినొకరు పిలుచునట్లు భావించకుము. మీలో నుండి తప్పించుకొని గప్‌చుప్‌గా వెళ్ళిపోవు వారిని అల్లాహ్ నిశ్చయముగా ఎరుగును. అతని ఆదేశమును వ్యతిరేకించు వారు ఏదేని ఆపద వారికి సంభవించునని, దుఃఖకరమైన శిక్ష పడునని బయపడవలెను.

మరో చోట ఇట్లు గలదు. يَآيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيْكُمْ (అన్ఫాల్:25) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్, ప్రవక్త, మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుము.

ప్రవక్త పిలుపునకు వెంటనే సమాధానిమిచ్చుట ఒక అనివార్య విషయమే కాక విశ్వాసములోని ఒక పెద్ద లక్షణము. ఆ ప్రముఖులు అనుసరించిన ఈ విధానమును సమంజసమైనది. ప్రవక్త ఉన్నచోట నమాజ్‌యే ముఖ్య ఉద్దేశము కాదు, మరేదైన సత్కార్యము కూడ ముఖ్య ఉద్దేశము కాదు. ఎల్లప్పుడు కొనసాగు ముఖ్య ఉద్దేశము కేవలం అల్లాహ్‌ను చేరుకోవడం, అతని ఆదేశాలను శిరసా వహించడం. ఇందుకు తగిన అనేక ఉదాహారణలు హ్రజత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారి అనుచరులలో కనిపించినట్లు, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో కూడ మనకు కనిపించును. నేటి కాలంలో మరియు ఎల్లప్పుడు అత్యంత ప్రధానమైన విషయంగా పేర్కొను ఆంశంను గూర్చి హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) జమాఅత్ సభ్యులందరికి శ్రద్దను చూపించెను. ఆ విషయం ఏమనగా, వాస్తవానికి విశ్వాసి చాలా శ్రద్దను చూపించువరకు వేచి ఉండడు. అతనికి కేవలం సూచనయే చాలును. ఆ సంజ్ఞాలను అర్ధంచేసుకొని వారు ఎంత ఉత్తేజంతో పని చేయుదురనగా చూసేవారు వారిని పిచ్చివారనుకొందురు. అందుకే పరిపూర్ణమైన విశ్వాసులందరిని ప్రపంచీకులు పిచ్చివారిగానే భావించుకొన్నారు. మరల వారు ఇలా తెల్పిరి. మౌల్వి యార్ ముహమ్మద్ గారు నా ఉపాధ్యాయులు అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుడు కూడ. అతని మెదడులో ఏదో లోపం ఉండేది, లేదా అతని మేదస్సు వృద్ధి చెందకపోవచ్చును. అందుకే అతడు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తన ప్రియుడిగా, తనకు తాను వారి ప్రేమకునిగా భావించుకొనేవారు. ఆ ప్రేమలో వారు ఎంతగా లీనమైపోయారనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారినే వాగ్ధాత పుత్రిడిగా, ముస్లెహ్ మౌవూద్‌గా నిర్ధారించినటు భావించుకునేవారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి గల అలవాటు ఏమనగా వారు ఎప్పుడైన ఏదైన విషయంను గూర్చి చర్చించుచున్నప్పుడు ఉత్తేజంతో వారి తొడలపై ఇతరులను పిలిచినట్లు సంజ్ఞా వలే చేతులతో కొట్టుకునేవారు. ఒకరోజు సాధారణంగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఉపన్యసించుచు ఉత్తేజంతో తమ చేతులను ఆడించిరి, వెంటనే యార్ ముహమ్మద్ గారు దూరు రుంటు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సామిప్యంలో చేరిరి. ఆ తరువాత ఏవరో ఒకరు వారిని అలా ఎందుకు చేసినావని ప్రశ్నించగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ వద్దకు రమ్ము అని సంజ్ఞా చేసిరి, ఆ సంజ్ఞా నావైపే యుండెను, అందుకే నేను దూకుకుంటు వారి వద్దకు చేరుకుంటినని సమాదానం ఇచ్చెను. ఇంతగా వారిలో పిచ్చి ముదిరిపోయినది. కాని కొన్ని రకాల ప్రేమలు చాలా ఆనంధమును కల్గించును. చివరికి వారి ఈ పిచ్చి ప్రేమ ద్వేషంగా మారకుండ అభిమానంగా మారినది. ప్రేమ పిచ్చివాళ్ళు ఇతరులకు సంజ్ఞా చేసినను వారికే చేసినట్లు భావించుకొందురు, వారికి ఎలాంటి సంజ్ఞలు చేయకున్నను వారికే చేసినట్లు సంతోషపడుదురు. హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) జమాఅత్‌ను ఉద్దేశించి ప్రసంగించుతు దేవుని ప్రేమను పొందు జాతి తమదని వాగ్దానం చేయువారు వారి కొరకు చేసిన సరైన సంజ్ఞను ఎందుకు గుర్తించడం లేదు, మన జమాఅత్ సభ్యులలో ఏ ఒక్కరికి కూడ మౌల్వి యార్ ముహమ్మద్‌కు ఉన్నంతైన పిచ్చిప్రేమా లేదా? అతడు కేవలం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన చేతులను తన తొడలపై కొట్టుకొవడంతో తనను పిలిచారని భ్రమించేవాడు. కాని ఇచట అల్లాహ్ తాలా చాలా స్పష్టముగా తన ఆదేశాలను తెలియజేయడం జరిగినది. మరియు అతని మసీహ్ కూడ ఆదేశించడం జరుగుతుంది. అయన కూడ మనము అటువైపు శ్రద్ధ చూపడం లేదు. అందువలన ఈ ఆంశం వైపునకు మనము ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి యున్నది. ఎంత వరకు మనము అల్లాహ్ తాలా ఆదేశాలను, సంజ్ఞలను అర్ధము చేసుకున్నామో మనలను మనము

పరీక్షించుకోవలసి యున్నది.

ప్రతి పని అల్లాహ్ తఆలా ప్రీతి, అతని ఆదేశముల ప్రకారము చేయుము. ప్రజలను సంతోషపెట్టుటకు పని చేయకూడదు. మరల వారు ఇలా తెల్పిరి, మౌల్వి గులాం అలి సాహేబ్ వహాభి వర్గమునకు చెందిన ఒక తీవ్రమైన వ్యతిరేకుడు. వహాభి దృష్టిలో భారతదేశంలో నమాజ్-ఏ-జుమా సల్పవచ్చును, కాని హన్ఫిల దృష్టిలో భారతదేశంలో జుమా నమాజ్ సల్పకూడదం సమంజసం కాదు. ఆ కాలంలో చిత్ర విచిత్ర సమస్యలు ఉండేవి. ఎందుకనగా వారి దృష్టిలో ముసల్మాన్ చక్రవర్తి, ముసల్మాన్ అధికారులు ఉన్నచోటనే జుమా నమాజ్ సల్పుట సమంజసం అని భావించేవారు. అంతేగాకా ముసల్మాన్‌ల ప్రాంతమై యుండవలెయునని, మరియు ఖాజియే (ధర్మకర్తయే) జుమా నమాజ్ చదువించవలెనని కూడ వారి అభిప్రాయం. కాన భారతదేశంలో ఆంగ్లేయులు పరిపాలన కొనసాగించుచున్నారు. అందువలన ముసల్మాన్ చక్రవర్తి, ముసల్మాన్ ఖాజి ఇరువురు లేనందున భారతదేశంలో జుమా నమాజ్ చదవడం భావ్యం కాదని భావించేవారు. అందువలనే ఈ సమస్య తలెత్తినది. మరో వైపు మిమ్మును జుమా కొరకు పిలిచినప్పుడు మీ పనులన్ని వీడి జుమా నమాజ్ కొరకు పరుగిడుము అని పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశము ఉన్నందున వారి హృదయములలో సంతృప్తి ఉండేది కాదు. ఒకవైపు జుమా నమాజ్ సల్పవలెనని వారి మనస్సులో కోరిక ఉన్నను, మరోవైపు హన్ఫి మొల్వీలు ఎక్కడ వారికి వ్యతిరేకంగా ఫత్వా జారి చేయుదురో అని భయపడుతుంటారు. ఈ కష్టతరమైన సమస్య నుండి బయటపడుటకు వారు ఒక ఆనవాయితిని ఏర్పర్చుకొనిరి. అది ఏమనగా జుమా రోజు ముందుగా జుమా నమాజ్ చదువేవారు, ఆ తరువాత మరల జొహర్ నమాజ్ చదువేవారు, మరియు జుమా నమాజ్ సరియైనచో జుమా చదువిన ప్రతిఫలం లభించును, లేదా జొహర్ నమాజ్ చదువిన ప్రతిఫలం అయిన లభించును. అందువలనే వారు జొహర్ నమాజ్‌ను జొహర్ అని పిలువకుండ జాగ్రత నమాజ్ అని పిలుచుకునేవారు. పైగా ఒకవేళ అల్లాహ్ తాలా మన జుమా నమాజ్ స్వీకరించనచో మనము జొహర్ నమాజ్‌ను ఆదారంగా చూపించవచ్చును, లేదా అల్లాహ్ తాలా జోహర్ నమాజ్‌ను స్వీకరించనిచో మనము జుమా నమాజ్‌ను అల్లాహ్ సన్నిదిలో ప్రవేశపెట్టవచ్చునని సంతృప్తి చెందేవారు. ఒకవేళ ఏవరైన జాగ్రత నమాజ్ చదువనిచో వారిని వహాభిలన అభిప్రాయ పడేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి, ఒకసారి మౌల్వి గులాం అలి గారితో మేము గుర్దాస్ పూర్ వెళ్ళితిమి. మార్గమధ్యలో జుమా నమాజ్ సమయం అయినది. మేము నమాజ్ చదువుటకు ఒక మస్జిద్‌లోకి వెళ్ళితిమి. వారి (అ.స) ఆచరణ అధికంగా వహాభిలతో కలసి మెలసి యుండేది, ఎందుకనగా వహాభీలు హదీసుల ప్రకారం నడుచుకొనుటను తమపై విధిగా చేసుకొనిరి, అంతేగాకా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహ వసల్లం గారి సాంప్రధాయం ప్రకారం నడుచుకొనుటలోనే మానవునికి విముక్తి లభించుననునది వారి అభిమతం. మొత్తంనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) మౌల్వి గులాం అలి గారితో మస్జిద్‌లోకి వెళ్ళి జుమా నమాజ్ చదువిరి. జుమా నమాజ్ చదువిన తదుపరి మౌల్వి గులాం అలి గారు నాలుగు రకాతుల జొహర్ నమాజ్ సల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మౌల్వి గులాం అలి గారితో మౌల్వి గారు జుము నమాజ్ తరువాత ఈ నాలుగు రకాతుల నమాజ్ ఏమిటి అని ప్రశ్నించగా మౌల్విగారు జగ్రాత నమాజ్ అని సమాధానం ఇచ్చిరి. అందుకు నేను మౌల్విగారు మీరు అభిమతం ప్రకారంగా ఇలాంటి సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు, అయననను మీరు ఎలా దీనిని సల్పినారని ప్రశ్నించితిని. ఈ జాగ్రత నమాజ్ దేవుని సన్నిదిలో మన జుమా నమాజ్ స్వీకరించబడుచున్నదా? లేదా జోహర్ నమాజ్ స్వీకరించబడుచున్నదా? అనే ఆలోచనతో చదవలేదు. ఇది కేవలం ప్రజలు వ్యతిరేకించకూడదనే భయంతో సల్పిన నమాజ్ అని సమాధానం ఇచ్చిరి. అనేకులు మౌల్వి గులాం అలి గారు ఆచరించినట్లు ఆచరించుదురు. తమ మనస్సులో జుమా నమాజ్ సల్పినామని సంతోషపడుచు, జోహర్ నమాజ్ సల్పనట్లుగా ఇతరులను సంతోషపెట్టుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒకసారి ఒకరు సభలో మన జమాఅత్‌లోని అధికులు గడ్డము తీసివేయుదురని విన్నవించంగా వారిట్లనిరి. దైవ ప్రేమయే అసలు విషయము. వారిలో దైవ ప్రేమ ఏర్పడినప్పుడు యాదృచ్ఛికముగా వీరు మనలను అనుసరించడం మొదలు పెట్టుదురు.

మనము వాస్తవ రీతిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాటలను అల్లాహ్ తఆలా అనుగ్రహముతో అర్థము చేసుకొందుము గాక! మనలో నిజమైన భక్తి ఏర్పడు గాక! మన ప్రతి కర్మ, వాక్యము అల్లాహ్ తఆలా ఆజ్ఞలకనుగుణముగా యుండుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ సీరియా నివాసులైన గౌ॥ అబ్దున్నూర్ జాబీ గారి పరోక్ష పార్థివ నమాజ్ చదువించిరి. వీరు 1989లో జన్మించిరి. బహుశా సిరియా ప్రభుత్వం వారిని బంధించినది. పూర్తి వివరాలు తెలియ పర్చడం లేదు కాని అందిన సమాచారం ప్రకారం కొన్ని సంవత్సరాల క్రితమే వారు వ్యాపార నిర్వాహణ విద్యను పూర్తి చేసినారు. 31 డిసెంబర్2013 లో అచటి ప్రభుత్వం వారిని బంధించినది. బంధించుటకు గల కారణం ఒకరు వారి ఫోన్‌ను తీసుకొని సిరియా ప్రభుత్వ వ్యతిరేకులకు ఫోన్ చేసిరి. ఇది సిరియా దేశపు పరిస్థితులు చెడిపోవుటకు ముందు విషయం. ఎవరైన అవసరం కొరకు ఫోన్ అడిగినచో వారికి ఫోన్ ఇవ్వడంలో ఎలాంటి అభ్యంతరం ఉండదు. కాన ఇచట దేశ ద్రోహులు వారి ఫోన్ తీసుకొని తమ వారితో ఆర్థిక లావాదేవిల గుర్చి సంభాషించుకోవడం జరిగినది. ఇలాంటి విషయంలో ప్రభుత్వం అపజడపజడు ఫోన్‌లను ట్యాప్ చేసి పరిశీలిస్తుంటారు. తద్వారా వారు పట్టుబడిరి. మరియు వార ఫోన్ నుండి దేశ ద్రోహులకు ఫోన్ చేసినట్లు ఆధారాలు లభించినవి. అందువలన వారిని బంధించి, ఆ తరువాత వారిని వధించిరి. ఈ విధముగా వారు అమరత్వం పొందిరి. వైద్య రిపోర్ట్ ప్రకారం బంధించిన మూడవ రోజే వారి తలకు చాలా త్రీవ్రమైన గాయం చోటు చేసుకోవడం వలన వారు మరణించినట్లు నివేదికలో పేర్కొనడం జరిగినది. ఎందుకనగా ప్రభుత్వ పోలీస్‌లు చాలా కృరత్వంను ప్రదర్శించుతారు. దేశ ద్రోహులకు విధించే శిక్షనే తిరుగుబాటు దారులకు కూడ విధించుతారు. వారి మరణం వార్త వారి కుటుంబ సభ్యులకు ఫిబ్రవరి 22న, అందినది. ఇన్నాలిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్.

వీరు సలీముల్ జాబిగారి మనవడు, సలీముల్ జాబి గారు చాలా పురాతన అహ్మదీయులు, వీరు హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) గారి సమయంలో రబ్వాకు కూడ వెళ్ళిరి. వీరికి ఉర్దూ చాలా స్పష్టంగా వచ్చును. వారి ప్రాంతములో, వారికి తెలసిన వారిలో వారు చాలా సున్నత స్వభావులు, అందరితో కలసి మెలసి ఉండేవారు, చాలా మంచి స్వభావులు, తెజోవంతులు, వారిలో ఏనాడు కఠినత్వం కనపించేది కాదు. ఆరోగ్యవంతులు, బలిష్ఠ శరీరం కలవారు. వారి సోదరి హిబతున్నూర్ జాబి గారు ఇలా తెల్పిరి, వారి సోదరుడు జన్మించక ముందే వారి తల్లి ఒక కుమారుడు జన్మించినట్లు స్వప్నం చూసిరి. ఆ స్వప్నంలోనే వారికి మీరు ఒక తెజస్సుకు జన్మనిచ్చారని చెప్పడం జరిగినది. ఆ తరువాత కాలంలో నాలుగవ ఖలీఫా మిర్జా తాహిర్ అహ్మద్ గారు వారికి అబ్దున్నూర్ అని నామకరణం చేయడమైనది. మరల వారు ఇలా తెల్పిరి, మా సోదరుడు చాలా విదేయత గలవాడు, తెలివైనవాడు. తెలివి గలవారిని, సమర్ధవంతులను పొగడ్తూ ఉండేవారు, చివరిసారిగా వారితో నేను ఫోన్లో మాట్లాడినప్పుడు ఒకవేళ నీవు స్వచ్ఛమైన అహ్మదీయురాలివైనచో ఇతరులను మన్నించడం నేర్చుకొమ్మని సలాహా ఇచ్చిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచునుగాకా! వారి వెనుక తల్లి, సోదరుడు, సోదరి తాత ఉన్నారు. వారందరికి సహనంను అనుగ్రహించుగాకా! సిరియా పరిస్థితులు చాలా భయానకంగా ఉన్నాయి, అచటి ప్రజల గుర్చి దు:ఆ చేయగలరు. అచట ప్రభుత్వ దౌర్జన్యాల వలనే ఆ దేశ ప్రజలు దేశ ద్రోహులుగా మారుచున్నారు. ప్రస్తుతం ఇరువురు ఒకరపై మరొకరు అధికంగా దౌర్జన్యం కొరకు పాల్పడుచున్నారు. ఈ మధ్యలో మూడవ గ్రూపు తయారు అయ్యి ఇస్లాం పేరున చాలా దౌర్జన్యాలు చేయుచున్నారు, అచటి సంస్కార వంతులు ఎవ్వరు కూడ ఆయా ప్రభుత్వాలతో సురక్షితంగా లేరు, ఒకవైపు ప్రభుత్వం మరోవైపు ఇస్లాం నామమున ప్రభుత్వం ఏర్పాటు చేయువారు ఇరువురు దౌర్జన్యానికి పాల్పడుచున్నారు. వీరివురిలో అహ్మదీయులు, సాదారణ ప్రజలు నలిగిపోవుచున్నారు. అల్లాహ్ తాలా వారిపై అనుగ్రహంను కురిపించును గాకా! వారి దౌర్జన్యం నుండి సాధారణ ప్రజలను, సిరియా దేశాన్ని విముక్తి చేయును గాకా! ( ఆమీన్)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
Vol.1. Thursday 21 April 2016 Issue No.7

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

వారిట్లనిరి. కారణమేమిటో నాకు తెలియదు. ఉదయం నుండి నా హృదయంలో ఒక ప్రేరణ చాలా గట్టిగా జరుగుచున్నది. ప్రజలు ఖుర్ఆన్ చదవాలనే అంశంపైన మీరు నేడు ప్రసంగము చేయగలరు. మాట్లాడుకుంటూ మేము పెద్ద మస్జిద్ సమీపములో యున్న హిందువుల గృహము వద్దకు చేరుకోగానే ప్రసంగము చేయుటకు ఒక సూక్తిని ఎన్నుకొనుమనిరి. తరువాత స్వయముగా يٰرَبِّ اِنَّ قَوْمِی اتَّخَذُوْا هٰذَا الْقُرْاٰنَ مَهْجُوْرًا (అల్ ఫుర్ఖాన్:31) ఈ సూక్తి బాగుండునని అనిరి. రాత్రి నుండి నా హృదయములో ఇదే సూక్తి ఆలోచన కలుగుచుండెను. దీని గూర్చి ప్రసంగించు ప్రేరణ గట్టిగా కలుగుచుండెనని నేను తెలిపితిని. బహుశా నీ ప్రేరణ ప్రభావమే నాపై పడినది కావచ్చునని వారనిరి. సారాంశమేమనగా ఇటువంటి అలలు యుంటాయి. ప్రతి హృదయములో ఇవి ఏర్పడును. ఎంత బలముగా, శక్తివంతమై యుండునో అంతే అధికముగా వ్యాపించును. వాటిలో భేదమేముండుననగా కొన్ని ఎంత బలహీనముగా యుండుననగా ప్రతి హృదయము వాటిని గ్రహించలేవు. ఉదా॥ గాలిలో అలలు యుంటాయి కాని వాటిని ఏ నేత్రము గ్రహించ లేదు. ఒక ప్రత్యేక ఉపకరణము మాత్రమే గ్రహించగలదు. అతి సూక్ష్మాతి సూక్ష్మ అణువులుండును. కాని ఏ నేత్రము వాటిని చూడలేదు. సూక్ష్మదర్శిని మాత్రమే వాటిని చూపించగలదు. హృదయములో ఏర్పడే అలల పరిస్థితి ఇదే విధముగా యుండును. కొన్ని ఎంత స్పష్టముగా, శక్తివంతముగా యుండుననగా అందరు గ్రహించెదరు. మానవునితో సంభవించిన ప్రతి కార్యము, మానవునికి కలిగిన ప్రతి ఆలోచన మిగిలియుండును. మిగిలియుండటమే కాక మానవులందరి మెదడునకు చేరును. కాని అది బలహీనమైనచో గ్రహించలేరు, గట్టిదైనచో అందరు గ్రహింతురు.

**ఏ వ్యక్తి తనను తాను బాధ్యతారహితునిగా భావించకూడదు:**

మనము మనలను ఏ విధముగా బాధ్యతారహితులుగా భావింతుమో అంత బాధ్యతారహితులము కాదను ఒక ఫలితము దీనితో మన కొరకు వెలువడెను. అందుకే వారు దీనిని నిర్లక్ష్యముతో నోటి నుండి పలుకుతారు. కాని నేను ప్రవేశపెట్టిన సాక్ష్యములు, ఉదాహరణలను బట్టి మానవుని ఏ కదలిక, ఏ కార్యము నిష్ఫలితము కాదని దీనితో తెలియును. అతని వరకే అది పరిమితముండక దూర దూరము వరకు చేరును. అది శక్తివంతమైనప్పుడు ప్రజలు గ్రహింతురు. బలహీనమైనప్పుడు ప్రజలు తక్కువ గ్రహింతురు. కాని తప్పక యుండును, కొంతైనా ప్రభావము తప్పక చేయును.

**ఖుర్ఆన నుండి గుప్త అలల నిరూపన:**

అందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను.

قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ۙ مَلِكِ النَّاسِ ۙ اِلٰهِ النَّاسِ ۙ مِنْ شَرِّ الْوَسْوَاسِ ۙ الْخَنَّاسِ ۙ الَّذِیْ یُوَسْوِسُ فِیْ صُدُوْرِ النَّاسِ ۙ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ

(అన్నాస్:2-7) ఇందులో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. మానవుని హృదయములో ఏర్పడు గుప్త అలలు కూడ ఇతరులను ప్రభావితము చేయును. ఎందుకనగా అతడిట్లు ఆదేశించెను. చెప్పుము. అనుమానములు పుట్టించు వాని దౌష్టముల నుండి శరణము యాచింతుము. అనగా తాము వెనుక యున్నను వారి దుష్ట ఆలోచనలు వెలువడి ఇతరుల హృదయములో పడును. వాతావరణములో వారు మాత్రము కనిపించకున్నను వారి దౌష్ట్యము హృదయములో పడునని ఇందులో చెప్పబడెను. అదెలా ? ఇదే విధముగా వారి హృదయములో పుట్టే అల రొనసాగును. ఇలా వారి దుష్ట ఆలోచనలు ఇతరుల వరకు చేరును. మరో విషయముతో కూడ ఇది ధృవీకరించబడెను. సాధారణముగా ఒక నూతన ఆలోచన వ్యాపించినప్పుడు వివిధ నగరములలో ఆయా ఆలోచన గల ప్రజలు నిలబడుదురు. ఇదే విధముగా పరిశోధనల గురించి కూడ ఇట్లు చూడబడెను. ఉదా॥ డార్విన్ సూత్రము గలది. దీని గురించి ముగ్గురు వ్యక్తులు దావాదారులున్నారు. ఒకరు ఆంగ్లేయులు, రెండవ వ్యక్తి జర్మన్ మూడవ వ్యక్తి ఫ్రాన్సీసీ. పరిశోధకుల వాక్యముల ప్రకారము ఏక కాలంలో ఈ ముగ్గురికి ఈ ఆలోచన కలిగెను. వీరు ముగ్గురు ఒకే కాలములో జరిగినట్లు రుజువైనది. విషయమేమనగా ఆలోచనలు పరస్పరము హృదయములలో ఏర్పడును.

**సత్యవంతుల సాంగత్యములో కూర్చొను ఆదేశము:**

అందుకే సత్సాంగత్య ఆదేశము గలదు. ఇందులో గల వివేకమేమనగా దైవ సత్పురుషుల మాట లిఖిత పూర్వకముగా లేదా ఇతరుల నోట కూడ తెలియును. మరల كُوْنُوْا مَعَ الصّٰدِقِیْنَ (అత్తౌబహ్:119) లో సత్యవంతుల సాంగత్యములో యుండు సూచన ఎందుకు ఇవ్వనైనది. ఇంకా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద యుండి బోధన పొందు లేదా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సాంగత్యములో యుండు గట్టి ఆదేశము అర్థమేమిటి. యదార్థమేమనగా హృదయము నుండి వెలువడిన తరంగపు ఆ ప్రభావము చూపినంతగా కేవలము మాటలు ప్రభావము చూపలేవు. ప్రతి హృదయము దానిని దూరము నుండి గ్రహించు విధముగా యుండదు. సమీపములో యున్నందున తరంగపు దృఢత్వము పెరుగును. త్వరగా ప్రభావము చూపును. అందుకే సామీప్యమును ఆదేశించనైనది. ఇదే కారణము వలన నీ కాలపు ప్రజలు ఉత్తములు, వారి తరువాత వచ్చువారు వారి కంటే తక్కువ స్థాయి కలిగియుందురు. వారి తరువాత వచ్చువారు వారి కంటే తక్కువ స్థాయి కలిగియుందురని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు తెలుపబడెను. ఇదే విషయమును రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. (బుఖారి కితాబుల్ మనాఖిబ్ బాబ్ పజాయిల్ అస్హాబున్నబియ్యి) వీరందరి సంస్కరణ పవిత్ర ఖుర్ఆన్, హదీసుల ద్వారా జరిగినది. ఇటులనే వారు పవిత్రులు, పరిశుద్ధులైరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలపు ప్రజలు ఉత్తమ స్థాయి కలిగియుందురు, వారి తరువాతి వారు వారి కంటే, వారి తరువాతి వారు వారి కంటే తక్కువ అని ఎందుకు తెలుపడెనను ప్రశ్న ఉత్పన్నమగును. దీని కారణమేమనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ద్వారా వెలువడిన అల ప్రభావము మొదటి కాలపు ప్రభావము ప్రజలపై పడెను. కాలము దూరమైనందున వారువాతి వారిపై తక్కువగుచూ పోయెను. నీళ్లలో రాయి విసిరినప్పుడు సమీప అలలు చాలా పెద్దగా, స్పష్టముగా యుండును. అలలు వ్యాపించిన కొద్ది మందగించుచూ పోవును. అనంతరం పూర్తిగా నిలిచిపోవు. కాని ఎంత బలహీనము, మందగించుననగా ప్రతి హృదయము వాటిని గ్రహించలేదు. గ్రహించినవారు కూడ పూర్తిగా గ్రహించలేరు. అందుకే ఆధ్యాత్మిక అల పుట్టించగల ఉనికితో ప్రాంత సామీప్యము లేదా కాల సామీప్యము పొందిన వారు ఆ అలతో ప్రయోజనము పొందుతారు. తరువాత వచ్చే వారి కంటే చాలా ముందంజలో యుందురు. (సశేషం)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz